


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
శుక్రవారం 27 జూన్ 2025
పేజీలు : 10


# మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరు బాధ్యత



**యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలి**
**విద్యా సంస్థలలో డ్రగ్స్ నిరోధక చర్యలను బలోపేతం చేయాలి**
**మత్తు పదార్థాలు జీవన నాశనానికి దారితీస్తాయి**
**విద్యార్థులు మానసిక,శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి**
**జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రమాకాంత్**
**డ్రగ్స్ తో జీవితాలు నాశనమవుతాయి**
**జిల్లా ఎస్పీ రఘునాథ్ గైక్వాడ్ వైభవ్**
**డ్రగ్స్ నిర్మూలనలో యువత ముందుండాలి**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు నెల రోజుల్లోపు ప్రారంభించాలి

మల్దకల్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉత్తర్వులు పంపిణీ కార్యక్రమంలో గద్వాల్ శాసన సభ్యుడు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తో పాల్గొని,లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అనంతరం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తులు స్వీకరించబడినట్లు అధికారులు తెలిపారు



# యువత మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు

యువత మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వాడకం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం స్థానిక బాలుర జూనియర్ కళాశాల మైదానం నుండి పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు నిర్వహించిన భారీ ర్యాలీకి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత సిగరెట్ కానీ మత్తు పదార్థాలు కానీ ఒక్కసారి తాగి చూద్దాం ఎలా ఉంటుందో అని ప్రయత్నం చేస్తారని అదే ఒక అలవాటుగా మారి మత్తుకు బానిసగా మారి తన జీవితంతో పాటు తల్లిదండ్రుల ఆశయాలను నాశనం చేసినవారవుతారని హెచ్చరించారు. అందుకు ఆ ఒక్కసారి కూడా మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని దాని వల్ల ఆరోగ్యం పాడై ఆసుపత్రి పాలవడంతో పాటు దొరికినప్పుడు జైలు పాలు కాక తప్పదన్నారు. వనపర్తి యువత చాలా మంచివారని ఇప్పటి వరకు ఎంతో మంది యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా బాగా చదువుకొని తమ బంగారు భవిష్యత్తు నిర్మించుకుంటున్నారన్నారు. ఇకముందు కూడా యువత ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల వాడకం నుండి దూరంగా ఉండాలని సూచించారు.



## టూవీలర్లకు టోల్ ఫీజు..

## క్లారిటీ ఇచ్చిన గడ్కరీ

జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాలకు కూడా టోల్ ఫీజు వసూలు చేయాలని కేంద్రం నిర్ణయించిందంటూ వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు.జులై 15 నుంచే అమల్లోకి తీసుకురానున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని స్పష్టంచేశారు.టూవీలర్లకు టోల్ వసూలు చేసే ఉద్దేశమేదీ లేదని పేర్కొన్నారు.కొన్ని మీడియా సంస్థలు ద్విచక్ర వాహనాలపై టోల్ పన్ను విధించడం గురించి తప్పుదారి పట్టించే వార్తలను వ్యాప్తి చేస్తున్నాయని తప్పుబట్టారు.టోల్ పన్నుపై పూర్తి మినహాయింపు కొనసాగుతుందని చెప్పారు.వాస్తవాలు తెలీకుండా తప్పుదారి పట్టించే వార్తలను వ్యాప్తి చేయడం సరికాదని పేర్కొన్నారు.ఎన్‌హెచ్ఏఐ కూడా ఇదే తరహా ప్రకటన విడుదల చేసింది.టోల్ ఫీజు ప్రతిపాదనేదీ లేదని స్పష్టంచేసింది.

## పెండింగ్ లో ఉన్న 180.38 కోట్ల మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు ఒకేసారి క్లియర్.

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన మెడికల్ రియంబర్స్మెంట్ పెండింగ్ బిల్లుల మొత్తం 180.38 కోట్లు నిధులను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఒకేసారి విడుదల చేశారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఒకవైపు, లెక్కకు మించిన సంక్షేమ పథకాలు మరోవైపు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులకు ప్రాధాన్యత ఇస్తూ డిప్యూటీ సీఎం వాటిని క్లియర్ చేశారు. గత ప్రభుత్వం కాలం లో 04- 03- 2023 నుంచి 20-06-2025 వరకు పెండింగ్లో ఉన్న బిల్లులను క్లియర్ చేసింది. ప్రభుత్వ నిర్ణయంతో 26,519 మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట కలిగింది.

## ఆశావర్కర్లపై అక్రమ కేసులు నమోదు

## బీఆర్ఎస్ రాంబాబు

**హైదరాబాద్ :** డిమాండ్ల సాధన కోసం ఆశావర్కర్లు శాంతి యుతంగా నిరసన తెలిపిన ఆశావర్కర్ల పై పోలీసులు అక్రమ కేసులు పెట్టడాన్ని బిఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని ఇటీవల కోఠి డిఎంఈ వద్ద శాంతి యుతంగా నిరసన తెలిపిన వేలాది మంది ఆశావర్కర్లను పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేశారని తెలిపారు. పోలీసులు మహిళలని చూడకుండా అప్రజాస్వామికంగా ఈడ్చుకుంటూ వెళ్లారని... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అడగడం ఆశాల తప్పు అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీని నెరవేర్చకుండా ప్రశ్నించిన ఆశలపై రేవంత్ సర్కార్ కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఆశలపై అక్రమ కేసులు పెట్టి పోలీసుస్టేషన్ చుట్టూ తిప్పుతూ చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపిన ఆశలపై కేసులు పెట్టిన పోలీసులు ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వ పెద్దలపై కేసులు ఎందుకు పెట్టకూడదని ప్రశ్నించారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు తమ పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

## గవర్నమెంట్ స్కూళ్లలో పెరుగుతున్న విద్యార్థులు

**హైదరాబాద్ :** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరుగుతున్న క్రమంలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన తరగతి గదులను నిర్మించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉన్నత ప్రమాణాలతో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలన్నారు. తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యా శాఖపై సీఎం రేవంత్ రెడ్డి ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. జిల్లాల్లో అదనపు కలెక్టర్లు వారంలో కనీసం 2 ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 48 వేల మంది విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అందుకు అనుగుణంగా పాఠశాలల్లో వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు.పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, అనంతరం ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్ చదివేందుకు జూనియర్ కాలేజీలలో చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంటర్మీడియట్ అనంతరం జీవనోపాధికి అవసరమైన స్కిల్ కోర్సుల్లో శిక్షణ పొందవచ్చు అని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. స్కిల్ కోర్సులు నేర్చుకుంటే వారి భవిష్యత్తుకు ఢోకా ఉండదని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.మధ్యాహ్న భోజనం తయారీకి సంబంధించి గ్యాస్, కట్టెల పొయ్యిల బాధల నుంచి మహిళలకు విముక్తి కల్పించాలన్నారు. మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళల కోసం సోలార్ కిచెన్లు ఏర్పాటుపై దృష్టి సారించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.యువతలో నైపుణ్యాలు పెంచాలన్న ఉద్దేశంతోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి తెలంగాణ ప్రభుత్వం రూపకల్పన చేసింది. ప్రొఫెషనల్ కోర్సులు పూర్తయ్యాక సైతం ఉద్యోగాలు రాకపోవడానికి సరైన స్కిల్స్ లేకపోవడం కూడా ఓ కారణమని రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలతో తరగతి గదులతో పాటు హాస్టల్స్ లో సౌకర్యాలపై తనిఖీ చేసే బాధ్యతను అడిషనల్ కలెక్టర్లు, ఉన్నతాధికారులకు అప్పగించారు

## రైలు పట్టాలపై కారు.. రీల్స్ పిచ్చి

**హైదరాబాద్ :** పిచ్చి పరాకాష్టకు చేరితే ఇలాగే ఉంటుంది. ఓ యువతి ఎక్కడా చోటు లేదన్నట్లు రైలు పట్టాలపై కారు నడిపింది. ఆమె నిర్వాకం వల్ల రైళ్ల రాకపోకలకు అంతరాయం తలెత్తింది. వికారాబాద్ జిల్లాలోని నాగులపల్లి, శంకర్ పల్లి మార్గంలో రైలు పట్టాలపై కారు నడుపుతూ యువతి హల్ చల్ చేసింది. దాదాపు ఏడు కిలోమీటర్ల మేర ఆమె కారు నడిపినట్లు సమచారం. రైలు పట్టాలపై యువతి కారు నడపటాన్ని గుర్తించిన కొందరు ఆమెను వారించారు. ఇలాంటి పిచ్చి పనులు చేస్తే ఆమె ప్రాణాలుతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని స్థానికులు ఆమెను అడ్డగించగా.. చాకుతో వారిని బెదిరించింది. ఆ తరువాత రైలు లోకో పైలట్ గమనించి చివరి నిమిషంలో రైలును ఆపారు. యువతిని స్థానికులు పట్టుకున్నారు. ఆమె చేసిన పిచ్చి పనుల వల్ల దాదాపు 2 గంటలపాటు ఆ మార్గంలో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. స్థానికులు యువతిని పట్టుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. శంకర్ పల్లి పోలీసులు అక్కడికి చేరుకుని యువతిని అదుపులోకి తీసుకున్నారు. ఆమెను యూపీకి చెందిన సోనీగా గుర్తించారు. హైదరాబాద్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేసేదని కానీ ఈ మధ్యే ఆమె జాబ్ పోయినట్టు పోలీసులు తేల్చారు. శంకర్ పల్లి నుంచి హైదరాబాద్ వైపుగా రైల్వే ట్రాక్ మీద ఆమె కారు నడిపిందని స్థానికులు చెబుతున్నారు. అయితే యువతి మానసిక పరిస్థితి సరిగ్గా ఉందా, లేక డ్రగ్స్ తీసుకుందా అని అనుమానిస్తున్నారు. పోలీసులు యువతి సోనిని వైద్య పరీక్షల కోసం చేవెళ్లలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పరిగి ఎమ్మార్వో ను సస్పెండ్ చేయాలి

**వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ సీలింగ్ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన అక్రమార్కులకు కట్టబెట్టిన పరిగి ఎమ్మార్వో ఆనందరావు పై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు ఫిర్యాదు చేశారు.అక్రమ మట్టి వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులకు సహకరిస్తు నెలనెలా మామూళ్లు వసూళ్లకు పాల్పడుతున్నట్లు జిల్లా కలెక్టర్ కు వివరించారు.అక్రమాలకు పాల్పడుతున్న పరిగి తహసిల్దార్ ఆనంద్ రావు ను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు వినతి పత్రం అందజేసినట్లు ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు, సిపిఐ, సిఐటియు నాయకులు తెలిపారు. అనంతరం పరిగి అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు.రంగం పల్లి గ్రామం సర్వే నెంబర్ 146/ఈ /2 విస్తీర్ణం :1-00 ప్రభుత్వ భూమి అక్రమ రిజిస్ట్రేషన్,అదే గ్రామంలో సర్వే నెంబర్ 256 విస్తీర్ణం 20 ఎకరాల 23 గుంటల ప్రభుత్వ సీలింగ్ భూమిని అక్రమాలకు కట్టబెట్టిందంటూ ఆరోపణలు చేశారు.గోవిందాపూర్ గ్రామం ప్రభుత్వ సీలింగ్ భూమిని కనీసం ఖాస్రా లేకుండానే సర్వేనెంబర్ 52 లో 16 -00 ఎకరాలు అక్రమ రిజిస్ట్రేషన్ పరిగి తహసీల్దార్ చేశాడని అన్నారు.అవినీతికి పాల్పడుతున్న తహశీల్దార్ ఆనంద్ రావుపై క్రిమినల్

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

**-కొనసాగుతున్న జర్నలిస్టుల రిలే దీక్షలు**



**నాగర్ కర్నూల్ : జూన్ 26**(ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో జర్నలిస్టుల చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం దీక్షకుహాజరైన సంఘీభావం తెలిపిన బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి సి.కళ్యాణ్, జిల్లా కోశాధికారి బి.దాస్, నియోజక వర్గ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య, తాలూకా కమిటీ,మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ కబడ్డీ జట్టు కెప్టెన్ గా పాలమూరు బిడ్డ



**నాగర్ కర్నూల్: 26 జూన్**(ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్ర మహిళా అండర్ 18 కబడ్డీ జట్టు కెప్టెన్ గా నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన క్రీడాకారిణి నందిని ఎంపికైనట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్ లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 28 నుంచి హరిద్వార్ లో ప్రారంభమయ్యే అండర్ 18 జాతీయస్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో తెలంగాణ అండర్18 కబడ్డీ జట్టు పాల్గొంటుందని తెలిపారు. సీతారాం, ఉమ్మడి జిల్లా నేతలు నందినిని అభినందించారు.

## విద్యుత్ ఘాతంతో ఆవు మృతి



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 26:** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్: విద్యుత్ ఘాతంతోఆవు మృతి చెందిన సంఘటన గండీడ్ మండలంలోని రంగారెడ్డి పల్లి గ్రామంలో గురువారం నాడు చోటుచేసుకుంది. గ్రామస్తులు బాధిత రైతు మేకల నాగయ్య తెలిపినవివరాల ప్రకారం గురువారం నాడు తెల్లవారుజామున తాడు తెంపుకొని మేత కోసం వెళ్లి ట్రాన్స్ఫార్మర్ దగ్గర కరెంట్ షాక్ కు గురై అక్కడికక్కడే మరణించిందని పశువులని జీవనాధారం చేసుకుని బ్రతుకుతున్నామని, ఆవు విలువ 70 వేల రూపాయల వరకు ఖరీదు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సహాయం అందించాలని రైతు నాగయ్య అన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

-మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై నవీద్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 26 (ప్రజా జ్యోతి): మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని క్రిష్ణా మండలం ముడుమాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కృష్ణా ఎస్ఐ ఎస్ఎం నవీద్ విద్యార్థిని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని మొక్కలు నాటడం వల్ల మనకు ఆక్సిజన్ ఇస్తాయని అందువల్ల మన సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు తోడ్పడుతుందని మత్తు పదార్థాలు బారిన పడితే మన భవిష్యత్తు నాశనం అవుతుందని విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన సూచనలు చేశారు. మత్తు పదార్థాల బారిన పడడం వల్ల అనారోగ్యానికి గురవ్వడమే కాకుండా అది ఒక వ్యసనంగా మారి నేర ప్రవృత్తికి దారితీస్తాయని ఉద్యోగాలు సాధించాలని కోరారు. అలాగే విద్యార్థులు యువకులు



తమ చుట్టుపక్కల ఉన్న వారూ ఎవరైనా మత్తు పదార్థాలు గంజాయి డ్రగ్స్ వంటివి సేవిస్తున్నట్టు తెలిస్తే వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్య అధికారి నిజముద్దీన్,ఇంచార్జ్ హెడ్ మాస్టర్ కూర్మయ్య, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, కృష్ణ పోలీసులు బృందం తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరు బాధ్యత

యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలి
విద్యా సంస్థలలో డ్రగ్స్ నిరోధక చర్యలను బలోపేతం చేయాలి
మత్తు పదార్థాలు జీవన నాశనానికి దారితీస్తాయి
విద్యార్థులు మానసిక,శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి
జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రమాకాంత్
డ్రగ్స్ తో జీవితాలు నాశనమవుతాయి
జిల్లా ఎస్పీ రఘునాథ్ గైక్వాడ్ వైభవ్
డ్రగ్స్ నిర్మూలనలో యువత ముందుండాలి
జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,


**నాగర్ కర్నూల్ : జూన్ 26** ప్రజా జ్యోతి జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ మరియు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల క్రీడా ప్రాంగణం నుండి జిల్లా ఆసుపత్రి, అంబేద్కర్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ.డి.రమాకాంత్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి నసీం సుల్తానా, ఎస్పీ రఘునాథ్ గైక్వాడ్ వైభవ్,కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి డి.రమాకాంత్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధికంగా యువత భారత దేశంలోనే ఉన్నారని యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడితే దేశం నాశనం అవుతుందని, మాదకద్రవ్యాలు గ్రామస్థాయి వరకు వచ్చాయని, సమాజానికి చీడపురుగులా మారక ద్రవ్యాల వ్యవస్థ మారిందని, మాదకద్రవ్యాలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా కళాశాలలు, పాఠశాలల్లో చదివే విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి అలవాట్లను నేర్చుకోవాలన్నారు. మాదకద్రవ్యాల వైపుకు వెళ్లకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. -డ్రగ్స్ నిర్మూలనలో యువత ముందుండాలి -జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల సమాజంపై ఏర్పడే దుష్పరిణామాలను నివారించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా యువత డ్రగ్స్ వినియోగం వల్ల ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను గుర్తించి, అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మత్తు పదార్థాలను అమ్మే వారి గురించి సమాచారం ఇవ్వడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఇప్పటికే జిల్లాలో డ్రగ్స్ బారిన పడిన యువత కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ మెరుగైన వైద్య సేవలు



అందుబాటులో ఉన్నాయన్నారు. 17 18 ఏళ్ల వయసులో ఉన్న యువత డ్రగ్స్ వైపు ఆకర్షితులయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో,వారికి సకాలంలో మార్గనిర్దేశనం అవసరమని విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి శారీరకంగా,మానసికంగా బలంగా ఉండాలని మత్తు పానీయాలు,సిగరెట్లు,గుట్కాలు,గంజాయి వంటి పదార్థాలు యువత ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయని హెచ్చరించారు. డ్రగ్స్ నిర్మూలనలో యువత చురుకుగా పాల్గొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ అన్నారు. -డ్రగ్స్ తో భవిష్యత్తు నాశనం అవుతుంది -జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అనంతరం జిల్లా ఎస్పీ రఘునాథ్ గైక్వాడ్ వైభవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వారంరోజుల నుండి మాదకద్రవ్యాల నిర్మూలనకు జిల్లాలో అనే కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, జిల్లావ్యాప్తంగా ఉన్న కళాశాలలో పాఠశాలల్లో విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. పోలీసులకు సమాచారం అందిస్తే జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతుందని, అందువల్ల అందరూ బాధ్యతతో ముందుకి వచ్చి, ప్రాణాంతకంగా పరిణమించే మాదకద్రవ్యాల నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని కోరారు. కార్యక్రమం అనంతరం అడిషనల్ ఎస్పీ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి,డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి, డి.ఎస్.పి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు లత, పోలీస్ శాఖ, సంక్షేమశాఖలతో పాటు వివిధ శాఖల అధికారులు, పాఠశాల, కళాశాలల, విద్యార్థులు, యువకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రైవేటు బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు

ప్రభుత్వ బడి అమ్మ ఒడి




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 26:** అలంపూర్ నియోజకవర్గ ఆలంపూర్ మండలం లోని సింగవరం1 స్కూల్లో పిల్లలు తక్కువ ఉండటం వలన మండల ఎంఈఓ అశోక్ కుమార్ ఉదయం 7 గంటల 30 నిమిషాల సమయంలో వారి గ్రామంలో పర్యటించి వారి తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లి దండ్రులతో ప్రభుత్వ పాఠశాలలలోనే నాణ్యమైన విద్య అదించడం జరుగుతుందని తెలిపారు.మా పిల్లలను మీ స్కూల్ కి పంపిస్తాము అని తల్లిదండ్రులు హామీ ఇచ్చారు, గ్రామసభ సింగవరం1లో ఉదయం 8 గంటలకు గ్రామ సభ నిర్వహించడం జరిగినది ఈ గ్రామసభలో మీ గ్రామంలోని పిల్లలను పాఠశాలలో చేర్పించాలని తెలియజేయడం జరిగింది గ్రామ ప్రజలు మా ఊరులోని పాఠశాలకు పిల్లలను పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ ఆర్,అశోక్ కుమార్ జిహెచ్ఎం శ్రీనివాసులు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డి. రమేష్, టీచర్ శివ శంకర చారి, సిఆర్ పి పెద్ద ఈదన్న, మరియు పంచాయతీ సెక్రటరీ హసీనా బేగం, ఉప సర్పంచ్ మద్దిలేటి, నాగభూషణం, ఈశ్వర్, నరేష్, బాలచంద్రుడు, ఆశ వర్కర్, అంగన్వాడీ ఆయా గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత




**నారాయణపేట నియోజకవర్గ ప్రతినిధి 26 జూన్ (ప్రజా జ్యోతి):** మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మఖ్తల్ నుండి మహబూబ్ నగర్ కు అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను మరికల్ సబ్ స్టేషన్ దగ్గర టాస్క్ ఫోర్స్, మరికల్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్ను విచారించగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు తెలియడంతో టిప్పర్ ఓనర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మరికల్ ఎస్సై రాము తెలిపారు. మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరు కూడా అక్రమంగా ఇసుక తరలించవద్దని అలా ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు నెల రోజుల్లోపు ప్రారంభించాలి





ఏడాది లోపు పూర్తి చేసుకొని స్వంత ఇంటి కలను సాకారం చేసుకోవాల

జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

**మల్దకల్ (ప్రజా జ్యోతి) జూన్ 26:** మల్దకల్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉత్తర్వులు పంపిణీ కార్యక్రమంలో గద్వాల్ శాసన సభ్యుడు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తో పాల్గొని,లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అనంతరం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తులు స్వీకరించబడినట్లు అధికారులు తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లా నుంచి వచ్చిన1.5 లక్షల దరఖాస్తుల్లో,ప్రతి దానిని నిర్దిష్టంగా వెరిఫై చేసి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతోందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరయ్యాయని,గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయివరకు పూర్తిగా వెరిఫికేషన్ చేసి,ఇల్లు లేని పేద కుటుంబాలను గుర్తించి,అర్హులైన వారికి గురువారం మల్దకల్ మండలంలో 480 మంజూరు పత్రాలు అందజేయడమైందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు చేయనుందని,ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా స్టేజ్ వారిగా నిధులు అందుతాయని తెలిపారు.తక్కువ ఖర్చుతో నిర్మాణ విధానంపై పూర్తి అవగాహనను హౌసింగ్ అధికారులు అందించనున్నారని,డబ్బులు ఎవరికీ ఇవ్వనవసరం లేదని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తక్షణమే ప్రారంభించి ఒక సంవత్సరంలోపు పూర్తి చేసుకోవాలని అన్నారు.రైతుల పంటల కోసం అవసరమైన విత్తనాలు,ఎరువులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.జిల్లా రైతు భరోసా కేంద్రానికి రూ.250 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలనుసద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,జోగులాంబ గద్వాల్ జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం ప్రత్యేక కృషి చేస్తున్నామని,ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.గతంలో సాగునీరు, త్రాగునీరు లేక కష్టాలు పడిన ప్రజలు,ఇప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం గద్వాల్ నియోజకవర్గానికి మంజూరు చేసిన 3500 ఇందిరమ్మ ఇళ్లలో 480 ఇళ్లు మల్దకల్ మండలానికే కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.గ్రామ స్థాయిలో అధికారులు నిబద్ధతతో పనిచేస్తుండటంతో లబ్ధిదారులు తక్షణమే ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించాలని కోరారు.ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా నిధులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమవుతున్నాయని, అధికారులే ప్రత్యక్షంగా వచ్చి సూచనలు అందిస్తరాని తెలిపారు.ప్రతి పేదవారి సొంతింటి కలను ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి,స్పెషల్ ఆఫీసర్ సంగీత లక్ష్మి,స్థానిక ప్రజా ప్రతినిధులు,లబ్ధిదారులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

:ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ నరసింహులు

మల్దకల్ జూన్26(ప్రజాజ్యోతి డివిజన్):మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ నర్సింహులు అన్నారు. గురువారం మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఒకటి రెండు ఆధ్వర్యంలో డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజంపై మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ముఖ్యంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను విద్యార్థులు గుర్తించి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని సూచించారు. మత్తుపదార్థాలు అమ్మే వారి గురించి సమాచారం అందించడం పౌరుల బాధ్యతగా పేర్కొన్నారు. డ్రగ్స్ బారిన పడిన యువతకు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు.17-18 ఏళ్లలోపు యువత డ్రగ్స్ బారిన పడే అవకాశం




ఎక్కువగా ఉన్నందున, ఈ దశలో వారికి సరైన మార్గదర్శకం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి, శారీరకంగా-మానసికంగా బలంగా ఉండాలని సూచించారు. మత్తు పానీయాలు, సిగరెట్లు, గుట్కాలు, గంజాయి వంటివి యువత ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు యువత ముందుకు వచ్చి సమాజానికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఓ రామాంజనేయులు గౌడ్ అధ్యాపకులు గోవర్ధన్ శెట్టి మాధురి బాలకృష్ణ నీలవేణి సుధాకర్ టీచింగ్ స్టాఫ్ శ్రీనివాసులు హనుమంతు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించిన నూతన కమిషనర్..



**దేవరకద్ర జూన్ 26 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చే మీనుగోనిపల్లి గ్రామంలో గురువారం వార్డు నందు మున్సిపల్ నూతన కమిషనర్ నరేష్ బాబు ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. గ్రామాల్లో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లనిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. కమిషనర్ వెంట సీతా నాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివలింగానికి భక్తి శ్రద్ధతో అన్నాభిషేకం..



**దేవరకద్ర జూన్ 26 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో గురువారము ఆరుద్ర నక్షత్రం సందర్భంగా గ్రామానికి చెందిన కొందరు శివలింగానికి శివాలయంలో భక్తిశ్రద్ధలతో అభిషేకాలు నిర్వహించి తదుపరి అన్నాభిషేకం నిర్వహించారు. ఆలయఅర్చకులు నాగరాజు శివలింగానికి అన్న అభిషేకం అయిన తర్వాత పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు.


## గిరి జనుల సంక్షేమానికి ప్రత్యేక క్యాంపులు

**గిరిజనుల వికాసానికి, సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి అమలు చేస్తున్న పి.ఎం**



**మహబూబ్ నగర్ జూన్ 26 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద జిల్లాలో గుర్తించిన 25 గిరిజన ఆవాసాలలో ఈ నెల 25 నుండి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్దన్ తెలిపినారు. ఈ సధస్సులలో భాగంగా గురువారము హన్వాడ మండలం లోని అమ్మాపూర్ గ్రామములో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమములో వివిధ శాఖల అధికారులు పాల్గొని, జిల్లా గిరిజన మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము ద్వారా ప్రకటించబడిన ప్రధాన మంత్రి జన జాతీయ ఆదివాసి న్యాయ మహా అభియాన్ మరియు దర్తి ఆభా జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకముల పై అవగాహన కల్పించారు. ఆయుష్మాన్ భారత్ కార్డు, కులం సర్టిఫికెట్లు, కిసాన్ క్రెడిట్ కార్డు, జన్ ధన్ బ్యాంక్ అకౌంట్ మొదలగునవి లేని వారి పేర్లు గుర్తించి, వారందరికి ఆయా సేవలు అందజేయుటకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సమావేశం లో, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె జనార్ధన్, ఎల్ డి ఎం కాల్వ భాస్కర్, హన్వాడ తహశీల్దార్ ఎన్ . క్రిస్టాయక్, ఎంపిడిఓ యశోధ, పంచాయతీ కార్యదర్శి రాధ, అధికారులు, గ్రామ పెద్దలు, లబ్దిదారులు పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమరవాయి జెడ్పీ హైస్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్






**మల్దకల్ జూన్26(ప్రజాజ్యోతి డివిజన్):**విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పిస్తూ,ఉత్తమ ఫలితాల కోసం ఉపాధ్యాయులు నిబద్ధతతో బోధన చేయాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అన్నారు. గురువారం మల్దకల్ మండలంలోని అమరవాయి గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని తరగతులు, ల్యాబ్, మెస్, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి విద్యాసామర్థ్యాన్ని పరిశీలించారు. వారికి బోధన సులభంగా అర్థమయ్యేలా స్పష్టంగా బోధించాలంటూ ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులువిద్యార్థుల హాజరు పూర్తి స్థాయిలో ఉండాలని తెలిపారు .ప్రతి విద్యార్థి యూనిఫారమ్‌లో ఉండాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా చదువుకోవడానికి అవసరమైన అన్ని మౌలిక వసతులు పాఠశాలలో ఉండాలన్నారు.స్మార్ట్ బోర్డుల ద్వారా బోధన కొనసాగుతున్న తీరును పరిశీలించారు. స్మార్ట్ బోర్డ్‌లను ఉపయోగిస్తూ ప్రతి రోజు పాఠాలు జరిగేలా చూడాలని ఆయన సూచించారు. సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లో విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో పాఠ్యాంశాలను అభ్యసిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని విషయాలను సులభంగా అర్థం చేసుకునేలా, చురుకుగా పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలన్నారు. నూతన సాంకేతికతను బోధనలో సమర్థవంతంగా వినియోగించడం అవసరమని కలెక్టర్ సూచించారు.గోడపై మధ్యాహ్న భోజన మెనూను ఆకర్షణీయంగా చిత్రించిన ఉపాధ్యాయుడిని కలెక్టర్ ప్రశంసించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు మెనూ ప్రకారం ప్రతి రోజు పౌష్టికాహారం ఇవ్వాలని, భోజనపదార్థాలు నాణ్యంగా ఉండేలా చూడాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,పాఠశాలలో విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ,పాఠశాల ఫలితాలు మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ అందరూ కలిసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సురేష్, ప్రిన్సిపాల్ నరేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం.

మాట తప్పని మా మడమ తిప్పని మా ప్రభుత్వం.. ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర జూన్ 26 ప్రజా జ్యోతి** అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తమ ప్రభుత్వము మాట తప్పని మడమ తిప్పని ప్రభుత్వం అని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారము చిన్న చింతకుంట మండల కేంద్రంలోని ఎమ్మెస్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో చిన్న చింతకుంట మండలంకు చెందిన వివిధ గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యమని ఆయన అన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను రెండు సార్లు మోసం చేసిందన్నారు.పదేళ్లు అధికారంలో ఉండి గత ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే చిన్న చింతకుంట మండల కేంద్రంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే మొదటి విడతలోనే 65 ఇండ్లను చిన్న చింతకుంట మండల కేంద్రానికి ఇచ్చామని, చిన్న చింతకుంట మండల వ్యాప్తంగా 503 ఇండ్లను ఇచ్చామని ఆయనఅన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి, చిప్ప చేతికిచ్చిన ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తున్నామన్నారు, అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 500 లకే సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, 500 బోనాస్, సన్న బియ్యం ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం



ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు, ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఆయన తెలియజేశారు. మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం చిన్న చింతకుంట మండల కేంద్రంలో చాకలి సుగుణమ్మ, తెలుగు చింతకాయల బాలమ్మ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు అనాధికారులు మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపిటిసిలు మాజీ లబ్ధిదారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నూతన కమిషనర్. ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు..



**దేవరకద్ర జూన్ 26 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీకి కొత్తగా వచ్చిన నూతన కమిషనర్ నరేష్ బాబును గురువారము మండల కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి పనుల కోసం నాయకులు తమకు పూర్తిగా సహకారం అందించాలని ఆయన కోరారు. సన్మానం చేసిన వారిలో ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానం చైర్మన్ నరసింహారెడ్డి, సంత గుత్తేదారులు జగన్మోహన్ రెడ్డి నర్వ శ్రీనివాస్ రెడ్డి బీరప్ప కురువ మల్లప్ప సీతా నాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ కార్యక్రమం



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 26:** గురువారం ఎర్రవల్లి మండలం,కొండేరు గ్రామం నందు ఇందిరమ్మ ఇళ్ళకు అర్హులైన లబ్బిదారునికోసం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు అలంపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఎర్రవల్లి మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమనాద్రి ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల స్థలాలలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ప్రియాంక, పంచయత్ సెక్రెటరీ రాజు, ఇందిరమ్మ కమిటి సభ్యులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 26 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ఊట్కూర్ మండలం పెద్ద జట్రం గ్రామానికి చెందిన వీ.రాజు అనే వ్యక్తి తన ఇంట్లో చుట్టుపక్కల ఇండ్ల నుండి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని సేకరించి తన ఇంట్లో నిల్వ ఉంచినట్లు సమాచారం రావడంతో టాస్ఫోర్స్, ఊట్కూర్ పోలీసులు దాడులు నిర్వహించి 20 బ్యాగులలో 7 క్వింటాళ్ల 30 కిలోల రేషన్ బియ్యాన్ని పట్టుకొని ఊట్కూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. డి.టి కాలప్ప పంచనామా అనంతరం రాజు అనే వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఊట్కూర్ ఎస్సై రమేష్ తెలిపారు. ఎవరైనా రేషన్ బియ్యాన్ని విక్రయించిన, లేదా ప్రజల నుండి సేకరించి నిల్వ ఉంచిన అక్రమంగా తరలించిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

# ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన

**- ఐయాంయాంటీ డ్రగ్ సోల్జర్ గా విద్యార్థులు, పోలీసులు సెల్ఫీ ఫోటోస్**





మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 26 (ప్రజా జ్యోతి): గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల పై అవగాహన కలిగి ఉండి వాటికి దూరంగా ఉండాలని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం (ఇంటర్నేషనల్ యాంటీ డ్రగ్ డే) సందర్భంగా మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు గంజాయి డ్రగ్స్ కొకైన్ లాంటి మత్తు పదార్థాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించి ఐయాంయాంటీ డ్రగ్ సోల్జర్ గా సెల్ఫీ ఫోటోలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి వాటిపైన అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ గారు కొన్ని సూచనలు చేశారు. విద్యార్థులు అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులను, గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తున్నట్టు తెలిస్తే వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ లేదా డయల్ 100 కి తెలియజేయాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు తెలియని వ్యక్తులు చాక్లెట్లు తినుబండారాలు ఇస్తే తీసుకోరాదని సూచించారు. ఇలాంటి మత్తు పదార్థాలు పై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండి వాటి జోలికి తమ తల్లిదండ్రులు వెళ్లకుండా వారికి కూడా అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టి బాగా చదువుకోవాలని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఎస్సై తెలిపారు. అనంతరం పోలీసులు విద్యార్థులు ఉపాధ్యాయులు ఐయామ్ యాంటీ డ్రగ్ సోల్జర్ గా విద్యార్థులు సెల్ఫీ ఫోటోలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, మక్తల్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# మారకద్రవ్యాల మత్తులో జగత్తు.. జీవితం చిత్తు వింధ్య నాయక్



**నారాయణపేట నియోజకవర్గ ప్రతినిధి 26 జూన్ (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ప్రధాన న్యాయమూర్తి మరియు లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ శ్రీ బోయ శ్రీనివాసులు ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ వింధ్య నాయక్ అధ్యక్షతన నారాయపేట జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మారకద్రవ్యాల నివారణ దినోత్సవంని సీనియర్ సివిల్ జడ్జీ వింధ్య నాయక్ నిర్వహించారు మరియు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జీ సాయి మనోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తులో జగత్తు.. జీవితం చిత్తు అన్నారు. నేడు అంతర్జాతీయ మారకద్రవ్యాల నివారణ దినోత్సవం మారక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల కలిగే నష్టాలను యువతకు వివరించారు. యుక్త వయస్సులో ఉన్నప్పుడే కొందరు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తుంటారు. కొత్త ప్రయోగాలతో ప్రమాదాలు తెచ్చుకుంటున్నారు. ఎక్కువగా ఇలాంటి సమయంలోనే మత్తు పదార్థాలకు అలవాటు పడుతుంటారు. ఆడ మగా అని తేడా లేదు అమ్మాయిలు కూడా మత్తుకు బానిసలవుతున్నారు. ఒక్కసారి అలవాటు పడితే మత్తు ముంచేస్తుంది. దీని బారిన యువత జీవితాలను చిత్తు చేస్తున్నాయి. తల్లిదండ్రులు పట్టించుకోకపోడం, ఉద్యోగ సమస్య వంటివి యువత మత్తుకు అలవాటు పడేందుకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. చిన్న వయసులోనే పిల్లలు మత్తుకు అలవాటు పడుతున్నారు. ఇంట్లో గొడవలు, పెంపకంలో లోపాలు, తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరికి అలవాటు ఉండటం పిల్లల్ని మత్తుపదార్థాల వైపు చూసేలా చేస్తున్నాయి. ఒకసారి బానిసైతే చాలు దుష్ప్రభావాలు ఉంటాయి. వివిధ ప్రైవేట్ పాఠశాలలు, స్కూళ్లకు సైతం పాకడం ఆందోళన కలిగిస్తోంది. మాదక ద్రవ్యాలు అనగా మానవ శరీరానికి మిక్కిలి హాని కలిగించే కొన్ని పదార్థాలు. వీటిని ప్రపంచమంతా డ్రగ్స్ అని వ్యవహరిస్తారు. మాదక ద్రవ్యాల వాడకం ఒక ప్రమాదమైన వ్యసనము. ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనది. ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాల కన్నా తీవ్రమైన ప్రభావకాలు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 5.6 శాతం జనాభా అనగా 185 మిలియన్ల మంది ఇలా మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు అంచనాలు తెలుపుతున్నాయి.మాదక ద్రవ్యాలలో వివిధ రకాలున్నాయి. నల్లమందు, మార్ఫిన్, హెరాయిన్, చరస్, గంజాయి, మారిజువానా, కొకైన్, ఎల్.ఎస్.డి. మొదలైనవి ముఖ్యమైనవి. మాదక ద్రవ్యాలు నల్ల బజారులో అందుబాటులో ఉంటున్నాయి. వీనికి వివిధ ప్రాంతాలలో సంకేత నామాలతో చలామణీ అవుతుంటాయి. ఇలా అక్రమ వ్యాపారాలు దొంగ రవాణాకు పాల్పడుతూ కోట్లాది రూపాయల్ని గడిస్తుంటే, యువత వానిని వినియోగిస్తూ చెడిపోయి దేశానికి ద్రోహం చేస్తుంది. వీటికి అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులౌతున్నారు. ఒకసారి దీనికి బానిసలైన తర్వాత వీనిని సంపాదించడానికి ఎంతటి అకృత్యాలు, నేరాలు చేయడానికి వెనుకాడరు. మాదక ద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్స్టెన్స్ చట్టాన్ని చేసింది. ఈ మత్తు మందులు పండించేవారు, వ్యాపారం చేసేవారు, కలిగివున్నవారు చట్టపరంగా కఠినంగా శిక్షార్హులు. ఇలాంటి వ్యసనపరుల్ని మళ్ళీ మామూలు మనుషుల్ని చేయడం చాల కష్టమైన పని. వీరిని డ్రగ్ అడిక్షన్ కేంద్రాలు, మానసిక వైద్యుల ద్వారా చికిత్స చేసి కాపాడవచ్చును. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ కే. లక్ష్మీపతి గౌడ్, నాగేశ్వరి మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు, గ్రామీణ పేదరిక నిర్మూలన, కాలేజీ ప్రదేశంలో భద్రత, ఆరోగ్యం మరియు పర్యావరణం, చట్టాలు మరియు నియమాలు, పథకాలు తెలిపారు. మహిళల హక్కులను, భద్రతను కాపాడేందుకు అనేక ప్రత్యేక చట్టాలు ఉన్నాయి. వాటిలో కొన్ని ముఖ్యమైనవి: గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం–2005, లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పి ఓ ఎస్ హెచ్), బాల్య వివాహాల నిరోధక చట్టం, వరకట్న నిషేధ చట్టం, మరియు పోక్సో చట్టం (పి ఓ సి ఎస్ ఓ) వంటివి. ఈ చట్టాలు మహిళలపై జరిగే హింసను నిరోధించడానికి, వారి హక్కులను రూపొందించారని వివరించారు. లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, ఉచిత న్యాయవాదిని ఎలా పొందాలి వివరించారు. ఉచిత న్యాయ సహాయం, సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే సురేష్, డిఫెన్స్ కౌన్సిల్స్ కే. లక్ష్మీపతి గౌడ్, నాగేశ్వరి, కళాశాల ప్రిన్సిపాల్ పద్మ మరియు ఆంజనేయులు పోలీస్ సిబ్బంది మరియు ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటీర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లు పట్టివేత





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 26 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని సత్యారం గ్రామం నుండి అర్ధరాత్రి అక్రమంగా టిప్పర్లలో ఇసుకను తరలిస్తుండగా మక్తల్ శివారులో టాస్క్ ఫోర్స్,మక్తల్ పోలీసులు దాడులు నిర్వహించి రెండు టిప్పర్లను పట్టుకొని టిప్పర్ల డ్రైవర్లను విచారించగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు తెలియడంతో టిప్పర్ లను పోలీస్ స్టేషన్ కు తరలించారు. అర్ధరాత్రి ఎలాంటి అనుమతులు లేకుండా రెండు టిప్పర్లలో ఇసుకను తరలిస్తున్న టిప్పర్ల ఓనర్లపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా ఇలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటమని ఎస్ఐ హెచ్చరించారు.

## వనపర్తి డిసిసి అధ్యక్షుడి పదవికి నేను అర్హుడిని..!

**నిఖార్సైన కాంగ్రెస్ పార్టీ కోర్ కార్యకర్తగా నాకు హక్కు ఉంది**

**ప్రజాసేవ చేయడానికి ఒక అవకాశం ఇవ్వండి**

**డిసిసి పదవి ఇవ్వాలని అధిష్టానానికి అభ్యర్థించిన మాజీ కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షుడు కిరణ్ కుమార్**



**వనపర్తి ప్రతినిధి, జూన్ 26 (ప్రజా జ్యోతి):** వనపర్తి డిసిసి అధ్యక్షుడు పదవికి తాను అర్హుడినని నిఖార్సైన సీనియర్ కోర్ కాంగ్రెస్ కార్యకర్తగా నిబద్ధతతో పనిచేశానని అధిష్ఠానం గుర్తించి తనకు డిసిసి పదవి ఇవ్వాలని మాజీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డి కిరణ్ కుమార్ అధిష్టాన్నాని అభ్యర్థించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ పట్టణ అధ్యక్షులు డి కిరణ్ కుమార్ గురువారం తన నివాసంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి తాను విధేయుడిగా నిబద్ధతతో పనిచేశానని పార్టీ అధికారంలో ఉన్న లేకపోయిన కష్టకాలంలో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డానని తెలిపారు. వనపర్తి డిసిసి అధ్యక్షుడు పదవికి తాను అర్హుడినని డిసిసి అధ్యక్షుడిగా తనకు పదవి ఇవ్వాలని పార్టీకి ప్రజలకు మరింత సేవ చేయడానికి తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ నిఖార్సైన కార్యకర్తలకే పదవులు దక్కాలని కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గవర్నమెంట్ ప్లీడర్ గా ఉన్నానని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి పదవి కోసం గవర్నమెంట్ లీడర్ పదవికి రాజీనామా చేస్తానని ఖారాఖండిగా తెల్పి చెప్పారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, జిల్లా మంత్రిగా జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, పార్టీ ఇంచార్జ్ లకు పెద్దలను అందరిని అభ్యర్థిస్తున్నానని డిసిసి పదవి అభ్యర్థిగా తనకు మద్దతు తెలిపి ప్రజలకు సేవ చేయడానికి ఒక అవకాశం కల్పించాలని పత్రికాముఖంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను అభ్యర్థిస్తున్నాని ప్రకటించారు.

# ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు విధిగా పాటించాలి

డిఇఓ రమేష్ కుమార్

కల్వకుర్తి,జూన్ 26 (ప్రజా జ్యోతి ) ప్రైవేటు పాఠశాలలు కచ్చితమైన నిబంధనలు పాటించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు.గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఎస్. పీ.ఆర్ ప్రైవేటు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డులను డిఇఓ రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రతీ ప్రైవేటు పాఠశాల తప్పనిసరిగా యాజమాన్య బోర్డు, గవర్నింగ్ బాడీని ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ బోర్డు సభ్యులు తప్పనిసరిగా నెలవారి సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. అదేవిధంగా విధిగా తల్లిదండ్రులతో ప్రతినెలా తప్పనిసరిగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు.భద్రతా, ఆరోగ్య పరిశు భ్రతా కమిటీల ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలకు, ఇంటర్నెట్‌కు బానిసలు కాకుండా అవగాహన కల్పించాలన్నారు. నియమ నిబంధనలకు లోబడి ఫీజులు ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో విక్రయించవద్దని డిఇఓ స్పష్టం చేశారు. స్కూల్ బస్సులు భద్రతా నియమాలు పాటించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బస్సులో విద్యార్థుల పూర్తిరక్షణకు రోడ్‌సైడ్ పాఠశాలలు తప్పనిసరిగా రోడ్డుపై



జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. పాఠశాలల్లో తప్పనిసరిగా అగ్నిమాపక భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలను పాఠ్య ప్రణాళికలోభాగం చేయాలన్నారు. పాఠశాల భవనాలు పూర్తి భద్రతతో ఉండాలని, ఓపెన్ కారిడార్ ఉన్న అంతస్తుల్లో గ్రిల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.పాఠశాల విద్యార్థులతో మాట్లాడి విద్యార్థుల చదువు, ఫీజులు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.

# యువత మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు





జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రతినిధి, జూన్ 26 (ప్రజా జ్యోతి): యువత మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వాడకం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం స్థానిక బాలుర జూనియర్ కళాశాల మైదానం నుండి పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు నిర్వహించిన భారీ ర్యాలీకి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత సిగరెట్ కానీ మత్తు పదార్థాలు కానీ ఒక్కసారి తాగి చూద్దాం ఎలా ఉంటుందో అని ప్రయత్నం చేస్తారని అదే ఒక అలవాటుగా మారి మత్తుకు బానిసగా మారి తన జీవితంతో పాటు తల్లిదండ్రుల ఆశయాలను నాశనం చేసినవారవుతారని హెచ్చరించారు. అందుకు ఆ ఒక్కసారి కూడా మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని దాని వల్ల ఆరోగ్యం పాడై ఆసుపత్రి పాలవడంతో పాటు దొరికినప్పుడు జైలు పాలు కాక తప్పదన్నారు. వనపర్తి యువత చాలా మంచివారని ఇప్పటి వరకు ఎంతో మంది యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా బాగా చదువుకొని తమ బంగారు భవిష్యత్తు నిర్మించుకుంటున్నారన్నారు. ఇకముందు కూడా యువత ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల వాడకం నుండి దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా మాదకద్రవ్యాలు వాడుతున్నట్లు లేదా రవాణా చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలను సేవించడం వల్ల మన శరీరం అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలు అవుతామని, ఆసుపత్రితో పాటు జైలు పాలవుతామన్నారు. అందువల్ల యువత ఎట్టి పరిస్థితుల్లోను మాదక ద్రవ్యాలను తీసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాలను వనపర్తి జిల్లాలో అడుగుపెట్టనీయకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని తెలిపారు. మాదకద్రవ్యాలు వాడినా లేదా ఎవరివద్దనైనా కనిపించిన చట్ట ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం మాదకద్రవ్యాలను వాడమని, ఎక్కడైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇస్తామని యువత చేస్తా ప్రమాణం చేయించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వాడకం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ ర్యాలీలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు డిఎస్పి వెంకటేశ్వరరావు జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి ,డి. ఈ .ఓ అబ్దుల్ ఘని, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, మెడికల్ కళాశాల విద్యార్థులు, కళాశాల, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మినీ ట్యాంక్ బండ్ పై ప్రజలు ఆహ్లాదం పొందేందుకు మరిన్ని వసతులు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రతినిధి, జూన్ 26 (ప్రజా జ్యోతి): వనపర్తి పట్టణంలోని నల్ల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద ప్రజలు ఆహ్లాదం పొందేందుకు మరిన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టర్ నల్ల చెరువు మినీ ట్యాంక్ బండ్ ను సందర్శించారు. పట్టణ ప్రజలు ఉదయం సాయంత్రం నడకతో పాటు కుటుంబంతో ఆహ్లాదంగా గడిపేందుకు మినీ ట్యాంక్ బండ్ వద్ద మరిన్ని సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఇప్పటికే మంజూరు చేసిన పనులను చాలా ఆలస్యంగా పూర్తి చేస్తున్నారని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మున్సిపల్ డి. ఈ కి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి కలెక్టర్ వెంట ఉన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న క్రీడా పాఠశాలలకు ఎంపికలు



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 26 (ప్రజా జ్యోతి): క్రీడా పాఠశాలల అడ్మిషన్ల కొరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని స్టేడియంలో నిర్వహించిన నారాయణపేట జిల్లా స్థాయి ఎంపికలకు జిల్లాలోని 13 మండలాల నుంచి దాదాపు 100 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ జిల్లా స్థాయిలో నిర్వహించిన వివిధ శారీరక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎక్కువ మార్కులను సంపాదించిన విద్యార్థులను రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడా పాఠశాలల ఎంపికలకు పంపనున్నారు. పెట్టి జిల్లా స్థాయి ఎంపికల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అడిషనల్ ఎస్పీ రియాజ్ హుల్ హక్, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి పాల్గొని క్రీడా పాఠశాలలకు ఎంపికల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇక్కడ ఎంపికైన వారు త్వరలో హకీంపేటలో జరిగే రాష్ట్ర స్థాయి పాల్గొంటారని జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి వెంకటేష్ శెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులు వెంకటప్ప. బాలరాజ్, రమణ, సాయినాథ్, ఆనంతసేన, విష్ణు, రవి, రామకృష్ణ రెడ్డి, మౌలాలి, రాజశేఖర్, శ్రీధర్, పారిజాత, రాజేశ్వరి, అక్తర్, పరంజ్యోతి, బసంత్ రెడ్డి, కోచ్ హారిక లు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణ ప్రతి పౌరుడు బాధ్యత



**ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్స్ అండ్ సెషన్స్ జడ్జి బి.పాపి రెడ్డి**

**అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం ర్యాలీ నిర్వహణ**

**మహబూబ్ నగర్ జూన్ 26 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల పై యువత లో అవగాహన కలిగించాలని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్స్ అండ్ సెషన్స్ జడ్జి బి.పాపి రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో మహిళా, శిశు సంక్షేమ శాఖ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, పోలీస్ శాఖ లు స్టేడియం గ్రౌండ్ నుండి తెలంగాణా చౌరస్తా వరకు నిర్వహించిన అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం 2025 ర్యాలీని స్టేడియం గ్రౌండ్ వద్ద ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి బి.పాపి రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి.జానకి లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలల్లో విద్యార్థులు, యువత డ్రగ్స్ బారిన పడకుండా డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాలను వారికి అవగాహన కలిగించాలని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా డ్రగ్స్ వినియోగం అరికట్టేందుకు పోలీస్ జిల్లా యంత్రాంగానికి సహకారం అందించాలని అన్నారు. కేవలం అంతర్జాతీయ రోజున మాత్రమే కాకుండా అనునిత్యం మాదకద్రవ్యాల వినియోగం పై నిఘా ఉంచి ఎటువంటి సమాచారం ఉన్నా పోలీస్ శాఖ కు తెలుపాలని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల బారిన పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు.కీళ్ళపొలిస్, ఎక్సైజ్ యంత్రాంగం వివిధ శాఖలు సమన్వయం తో మాదకద్రవ్యాల నియంత్రణ కు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కళాశాలల్లో మాదక ద్రవ్యాల వినియోగం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణా పై ఎటువంటి సమాచారం తెలిసినా డయల్ 100, 1908 తో ఫ్రీ నంబర్ కు సమాచారం అందుంచాలని కోరారు. స్టేడియం గ్రౌండ్ వద్ద మహిళా శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను జిల్లా జడ్జి, కలెక్టర్, ఎస్.పి.,లు తిలకించారు. స్టేడియం గ్రౌండ్ నుండి తెలంగాణా చౌరస్తా వరకు డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు అంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ చౌరస్తా వద్ద డ్రగ్స్ నియంత్రణ పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత, అధికారులు, ఉద్యోగులు, సీనియర్ సిటిజన్ లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో డి.ఎస్.పి. వేంకటేశ్వర్లు, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి ఇందిర,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ, డి.పి.అర్. ఓ శ్రీనివాస్, ఎల్.డి.ఎం.భాస్కర్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, ఏ.ఎం. ఓ డి.శ్రీనివాస్, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ నటరాజ్, సీనియర్ పౌరం నుండి నాగభూషణం, జగపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యత తో అందించాలి





**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమ శిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించిన కలెక్టర్**

**గండీడ్ మండలం సల్కార్ పేట గ్రామం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జడ్.పి.హైస్కూల్, పూర్వ ప్రాథమిక పాఠశాల (అంగన్ వాడి ) లను తనిఖీ చేసిన కలెక్టర్**

మహబూబ్ నగర్ జూన్ 26 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యత తో అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమ శిక్షణ చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గురువారం గండీడ్ మండలం సల్కార్ పేట గ్రామంలో పర్యటించి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలు, జడ్.పి.ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాల లో 1,2,3 వ తరగతి గదులలో విద్యార్థుల బోధన పరిశీలించారు. 3 వ తరగతి లో గణిత కూడికలు గురించి బోధన చేస్తుండగా విద్యార్థుల వద్దకు వెళ్లి గణిత కూడికలు పరిశీలించారు ఒకటవ తరగతి కి వెళ్ళి ఇంగ్లీష్ లో ఏ బీ సీ డీ ఇంగ్లీష్ అక్షర మాల చదివించారు. ఇంగ్లీష్, తెలుగు అక్షరమాల, గణిత ప్రాథమిక భావనలు, రోజూ కొత్త పదాలు నేర్పించాలని, బాగా చదివించాలని, వెనుకబడిన విద్యార్తులపై బాగా శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు సక్రమంగా హాజరు కాని విద్యార్థులను రెగ్యులర్ గా హాజరు అయ్యేలా చూడాలని అన్నారు. ఎటువంటి ఫిర్యాదులు రానివ్వద్దని సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశు భ్రం గా ఉంచాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాని తనిఖీ చేశారు. అంగన్వాడీ లోని మధ్యాహ్నం భోజనం చేస్తున్న పిల్లలు ఆహారాన్ని పరిశీలించింది ఆహారంలో నాణ్యత లేకపోవడం వల్ల అసంతృప్తి వ్యక్తం చేసింది పప్పు చారు లాగా పలుచగా ఈరోజు గుడ్డు పెట్టారా ఎందుకు పెట్టలేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు, గర్భిణీ, బాలింతలకు పౌష్టిక ఆహారం, గుడ్లు సక్రమంగా అంద చేయాలని, వారి పర్యవేక్షణ చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రం పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తర్వాత జడ్.పి. ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను కలెక్టర్ రుచి చూసి పరిశీలించారు. వెజిటేబుల్ కర్రీ పలుచగా నీళ్ళ లాగా ఉండడం తో కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని అన్నారు. తర్వాత స్టోర్ రూమ్ లో బియ్యం, ఆహార పదార్థాలు పరిశీలించారు. కార్యక్రమం లో తహశీల్దార్ బి.మల్లికార్జున రావు తదితరులు ఉన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**-సిపిఐ జిల్లా సభ్యులు కొమ్ముభరత్**

**నాగర్ కర్నూల్ : జూన్ 26** ప్రజా జ్యోతి ఆగస్టు 1, 2వ, తేదీలలో కల్వకుర్తి పట్టణంలో నిర్వహించ తలపెట్టిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా మూడవ మహాసభలు జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త,పార్టి శ్రేణులు తరలి రావాలని కొమ్ము భరత్ విజ్ఞప్తి చేశారు.తాడూరు మండలం ఆకు నెల్లికుదురు గ్రామంలో గురువారం జరిగిన శాఖ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగాపాల్గొని మాట్లాడుతూ దేశంలో బిజెపి మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత దళితుల అలాగే మహిళల మైనార్టీల మాన ప్రాణాలకు ప్రమాదం ఏర్పడిందని ఎన్నో అవమానాలు దళితులపైన జరుగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉత్తర్ ప్రదేశ్ లో యోగి ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలో ఉన్న ప్రభుత్వం దళితులను రాజ్ పూర్ గ్రామంలో మేకలను దొంగస్తున్నారననే నెపంతో కొట్టి హింసించి ఊరంతా ఊరేగించి చెప్పులు మెడలో వేసి అవమానించిన సంఘటన ఇటీవల చోటు చేసుకుందని,ఇలా రోజు 150 పైగా ఘటనలు దేశవ్యాప్తంగా జరుగుతున్నా మోడీ సర్కార్ కు దళితుల పట్ల చిత్తశుద్ధి అంబేద్కర్ పట్ల గౌరవం ఏదీ లేదని,అలాంటి ప్రభుత్వం మరోసారి మూడోసారి అధికారం చేపట్టడం దేశ ప్రజల దురదృష్టకరమన్నారు.ఇక రాష్ట్రంలో 18 నెలలుగా కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలుకు ఇప్పటికీ నోచుకోలేదని రుణమాఫీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఇప్పటికి 44 శాతం మందికి ఆ పైగా రుణమాఫీ కాని రైతులు ఆందోళనలో ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ గ్రామ కార్యదర్శి ఉషన్న, కృష్ణయ్య, చంద్రయ్య, బాలయ్య, చిన్నయ్య, రామస్వామి, నరసింహ, చంద్రయ్య, ఇందిరమ్మ, నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా పాఠశాలలకు మొక్కలు పంపిణీ



**నారాయణపేట నియోజకవర్గ ప్రతినిధి 26 జూన్ (ప్రజా జ్యోతి):** తపస్ జిల్లా అధ్యక్షుడు షేర్ కృష్ణారెడ్డి తన కుమారుడు గురుచరణ్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం వలే ఆనవాయితీగా జాజాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలలో మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కలే జీవానికి ప్రాణాధారమని వాటిని పెంచితేనే మనుగడ స్థిరంగా కొనసాగుతుందని తెలిపారు. తన కుమారుని జన్మదిన సందర్భంగా గత దశాబ్ద కాలంగా ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భారతి, పద్మజ ఉపాధ్యాయులు మధు, భాను ప్రకాష్ విజయ,లక్ష్మణ్, నరసింహ,విశ్వనాథరెడ్డి, బాలకృష్ణ, గీత,రజిత,రఘు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయం లేని నాయకుల ఇష్టారాజ్యంతో కాంట్రాక్టర్ల అవినీతి

- అధికారుల లాలూచితో పక్కదారి పట్టిన అభివృద్ధి పనులు..!
- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్



**వనపర్తి టౌన్, జూన్ 26 (ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీ పరిధిలో 50 కోట్లకు పైగా టి యు ఎఫ్ యు డి సి నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల పనులలో అవినీతి, అక్రమాలు జరిగాయని పలు సాక్షాదారాలతో నిరూపిస్తానని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో పలు వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని అఖిల పక్ష ఐక్య వేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా పట్టణంలో వేస్తున్న సిసి రోడ్లలో నాణ్యత లేదని, నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్నారని ఆరోపించారు. నాయకుల జేబులు నింపుకోవడానికి అవసరం లేని చోట కూడా రోడ్డు పనులు చేయిస్తున్నారని అధికారుల పర్యవేక్షణ లేదని తీవ్రంగా ఖండించారు. మంచిగా ఉన్న రోడ్లను తీసివేసి మళ్ళీ రోడ్డు వేశారని, కోతికి కొబ్బరి చిప్ప ఇచ్చిన చందంగా వీరి వ్యవహారం ఉందని విమర్శించారు. వనపర్తిలో జరుగుతున్న అవినీతి పనులపై సి డి ఎం ఎ కు, తెలంగాణ సీఎస్ కు, హ్యూమన్ రైట్స్ కు, అవినీతి నిరోధక శాఖకు ఫిర్యాదు చేస్తున్నామని పత్రిక ముఖంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య, కొత్తగొల్ల శంకర్, బొడ్డుపల్లి సతీష్, రాజనగరం రామస్వామి, కురుమూర్తి, రాము, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 26 (ప్రజా జ్యోతి):** జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు ఉత్పత్తి చేయడం కానీ వినియోగించడం కానీ జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి నార్కోటిక్, నషాముక్త్ భారత్ సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంబంధిత శాఖల నుండి నివేదిక తీసుకోవడంతో పాటు బాధ్యతలను అప్పగించారు. మాదక ద్రవ్యాల సరఫరా పై పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో ఉన్న క్యాంటీన్ లు, పాన్ షాప్ లు, వైన్ షాపులలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ నిఘా పెట్టాలని అబ్కారీ శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని కళాశాలల్లో ఏర్పాటు చేసిన 222 యాంటీ డ్రగ్ కమిటీలను క్రియాశీలంగా మార్చి ప్రతి నెల మొదటి శుక్రవారం యాంటీ డ్రగ్ సమావేశాలు నిర్వహించి విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు జరిగే విధంగా చూడాలని ఇంటర్మీడియట్ నోడల్ అధికారిని ఆదేశించారు. కళాశాలల్లో నిర్వహించే యాంటీ డ్రగ్ కమిటీ సమావేశాలకు జిల్లా అధికారులు హాజరు కావాలని, అప్పుడప్పుడు తాను సైతం హాజరు అవుతానని తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనారోగ్యంతో వచ్చే యువతను నిశితంగా గమనించి ఏమైనా మత్తు పదార్థాల అలవాటు ఉందా అనే విషయాలను కనుక్కోవాలని వైద్య శాఖ అధికారులను సూచించారు. పత్తి, జొన్న ఇతర పంటల సాగులో అక్కడక్కడ గంజాయి పండించే అవకాశాలు ఉంటాయని అందువల్ల వ్యవసాయ విస్తీర్ణాధికారులు గట్టి నిఘా ఉంచి అనుమానం వస్తే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. గర్భిణీలు కల్లు తాగటం వల్ల వారి ఆరోగ్యం పాడవడంతో పాటు దాని ప్రభావం పుట్టబోయే పిల్లల పై పడుతుందని అందువల్ల గర్భిణీలు కల్లు తాగకుండా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ 2017 నుంచి ఇప్పటి వరకు జిల్లాలో 22 మాదకద్రవ్య కేసులు నమోదు అయ్యాయని 2025 సంవత్సరంలో 5 కేసులు నమోదు అయినట్టు తెలిపారు. వనపర్తి పట్టణంలో 2, గోపాల్ పేట మండల పరిధిలో 2, ఒకటి పెబ్బేరు లో నమోదు అయినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాలు వినియోగించే వారిపై, సరఫరా చేసే వారిపై, గంజాయి పండించే వారిపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత అధ్యాపకులతో పాటు తల్లిదండ్రుల పై ఉందన్నారు. పిల్లవాడు ఒంటరిగా ఉండటం, కళ్ళలో కళ్ళు పెట్టి మాట్లాడకపోవడం, కళాశాలకు తరచూ దుమ్మా కొట్టడం, అకస్మాత్తుగా కోపానికి రావడం, ప్రవర్తనలో మార్పులు వంటివి గమనిస్తే కౌన్సిలింగ్ ఇప్పించి కనిపెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదరపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య ఆర్డిఓ సుబ్రహ్మణ్యం ఉమాదేవి డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు ఎక్సైజ్ సూపరిండెంట్ బి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, డిప్యూటీ డి.యం.అండ్ హెచ్.ఓ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## విజయవంతమైన జాబ్ మేళా

**ఒకేషనల్ విద్య విద్యార్థులకు వరం అప్రెంటిషిప్, జాబ్ మేళ ప్రతి సంవత్సరం నిర్వహించబడుతుంది.**



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 26:** ఒకేషనల్ విద్య బీద విద్యార్థులకు వరం అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు అప్రెంటిషిప్, జాబ్ మేళా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అప్రెంటిస్ సీఫ్ జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా 1104 మంది విద్యార్థులు పాల్గొన్నారు వీటిలో 452 మంది విద్యార్థులు సెలెక్ట్ అయినారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి గురువారం నాడు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండి స్కిల్ డెవలప్మెంట్ గల వృత్తి విద్యా కోర్సులో చేరి సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన తెలిపారు. ప్రముఖ కంపెనీలు అమర్ రాజ. జీఎంఆర్.నిర్మలా దయాగ్నటిక్ సెంటర్,నిత్య మెడికల్ హాస్పిటల్ సంస్థలు లాంటి 15 సంస్థలు హాజరై విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు.వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సుల్లో ఎంఎల్టీ కోర్సులో మొదటి సంవత్సరంలో 500 మార్కులకు 496 మార్కులు సాధించిన చవాన్ సాయికుమార్. సెకండ్ ఇయర్ లో స్టేట్ ర్యాంక్ 1000 మార్కులకు జి.పావని ఎం పి హెచ్ డబ్ల్యు విద్యార్థిని కి 985 మార్కులు సాధించిన వారిని సిల్వర్ పథకములతో శ్యాలువతో సన్మానించారు ఈ కార్యక్రమానికి బోర్డు రాష్ట్ర మేళ పరిశీలకులుగా శ్రీనివాస్ పాల్గొని ఈ జాబ్ మేళా ప్రతిసారి మహబూబ్ నగర్ జిల్లాకు విజయవంతం అవుతుందని ఆయన అన్నారు. విద్యార్థులు ఉద్యోగాలు ఉపాధి పొందుతు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ త్వరలోనే నూతన భవనాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ బగవేణి నర్సింలు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలకు ఎంపికలు

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 26 (ప్రజా జ్యోతి):** క్రీడా పాఠశాలల అడ్మిషన్ల కొరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని స్టేడియంలో నిర్వహించిన నారాయణపేట జిల్లా స్థాయి ఎంపికలకు జిల్లాలోని 13 మండలాల నుంచి దాదాపు 100 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ జిల్లా స్థాయిలో నిర్వహించిన వివిధ శారీరక పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎక్కువ మార్పులను సంపాదించిన విద్యార్థులను రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడా పాఠశాలల ఎంపికలకు పంపనున్నారు. పెట్టి జిల్లా స్థాయి ఎంపికల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అడిషనల్ ఎస్పీ రియాజ్ హుల్ హక్, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి పాల్గొని క్రీడా పాఠశాలలకు ఎంపికల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇక్కడ ఎంపికైన వారు త్వరలో హకీంపేటలో జరిగే రాష్ట్ర స్థాయి పాల్గొంటారని జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి వెంకటేష్ శెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులు వెంకటప్ప. బాలరాజ్, రమణ, సాయినాథ్, ఆనంతసేన, విష్ణు, రవి, రామకృష్ణ రెడ్డి, మౌలాలి, రాజశేఖర్, శ్రీధర్, పారిజాత, రాజేశ్వరి, అక్తర్, పరంజ్యోతి, బసంత్ రెడ్డి, కోచ్ హారిక లు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

నాగర్ కర్నూల్ జూన్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి) జడ్పిటిసి ఎంపిటిసి గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తిమ్మాజిపేట గ్రామ కమిటీని మహమ్మద్ ఉస్మాన్, అబ్దుల్ రావుఫ్, షేక్ ముబారక్, దానం బాలరాజు, దేవా స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వరంలో మండల ప్రధాన కార్యదర్శి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాధవులు అధ్యక్షతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడుగా పుల్లయ్య రమేష్, ఉపాధ్యక్షులుగా వెంకటయ్య, సయ్యద్ అఫ్రోజ్, ప్రధాన కార్యదర్శి మహేష్, గౌరవ అధ్యక్షులు అన్వర్ కూలేది, కార్యవర్గ సభ్యులు మెకానిక్ బాలకృష్ణ, ఉప్పరి శేఖర్, చెవ్వ నిరంజన్, కోటగాడి నాగరాజు,యం డీ అవేజ్, యం డీ రెహమాన్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో పార్టీ బలోపేతం చేసి స్థానిక సంస్థల కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి విస్తృతం ప్రచారం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మమ్మల్ని



కమిటీలో అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఎంపీ మల్లు రవి కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాశ్ల వరుణ్ కుమార్ అబ్దుల్ వాసిఫ్, చింతకింది లింగం మహమ్మద్ షేరు, రవికుమార్, మహమ్మద్ షాకీర్, కొత్త మల్లేష్, యాహియా, కరుణాకర్, చేగుంట మన్యం, కాకి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కు విద్యార్థులు,యువకులు దూరంగా ఉండాలి

-లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నసీమ్ సుల్తానా

నాగర్ కర్నూల్:26 జూన్ ప్రజా జ్యోతి రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ మెడికల్ కళాశాల లో ఇంటర్నేషనల్ డే అగైనెస్ట్ డ్రగ్ అబ్యూస్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నసీమ్ సుల్తానా సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హాజరై మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ అనేటివి మానవ జీవితంపై ఎన్నో విధాలుగా ప్రభావాన్ని చూపుతున్నాయి,కాబట్టి అందరూ డ్రగ్స్ కు దూరంగా ఉండాలని,డ్రగ్స్ ఒకసారి వినియోగిస్తే మళ్ళీ మళ్ళీ తీసుకోవాలని అనిపిస్తుంది కాబట్టి డ్రగ్స్ కు దూరంగా ఉండి మన తోటి వారికి కూడా డ్రగ్స్ వినియోగించడం వల్ల జరిగే నష్టాల గురించి వివరించాలని,డ్రగ్స్ వాడకం వల్ల మనిషి మానసికంగా శారీరకంగా అనారోగ్యానికి గురవుతారని ముఖ్యంగా మనిషి యొక్క నాడీ వ్యవస్థ పై ప్రభావం చూపుతుందని అన్నారు.కాబట్టి డ్రగ్స్ తీసుకోవడం వల్ల మత్తులో వ్యక్తి ఎలా ప్రవర్తిస్తున్నాడో తనకే తెలియదు ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ వినియోగం ఎక్కువగా జరుగుతుంది కాబట్టి ప్రజలకు డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాల గురించి వివరించడానికి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, కాబట్టి ప్రతి ఒక్కరు తమ చుట్టుపక్కల ఉండే వారికి డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలను



వివరించాలని ముఖ్యంగా విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని డ్రగ్స్ తీసుకోవడం,సరఫరా చేయడం కుడా నేరమని డ్రగ్స్ కేసుల్లో అరెస్ట్ అయితే జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని అన్నారు.తదనంతరం విద్యార్థులకు డ్రగ్స్ గురించి నిర్వహించిన వ్యాస రచన,షార్ట్ ఫిలిం ఇతర విభాగాలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్లు దేవ సహాయం, అమరేందర్,అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి,ఎక్సైజ్ సూపరిండెంట్ గాయత్రి,బార్ అధ్యక్షుడు రమాకాంత్ రావు,బార్ అసోసియేషన్ సెక్రెటరీ మధు సూదాన్ రావు,న్యాయ వాదులు,పోలీస్ సిబ్బంది,అధికారులు, విద్యార్థులు పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఖాజీపూర్ లో ఉచితంగా 19 కుట్టు మిషిన్లు పంపిణీ

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్26:కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ భాగంగా ఖాజీపూర్ గ్రామంలో 19 మంది మైనారిటీ మహిళలకు ఉచితంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం "ఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం"లో భాగంగా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీని చేశారు.కోటి మంది మహిళలను లక్షాధికారులుగా చేయడమే ఈ పథకం యొక్క లక్ష్యం.ఈ పథకం మహిళలకు స్వయం ఉపాధి కల్పించి, వారి కుటుంబ ఆదాయాన్ని పెంచడంలో సహాయపడుతుంది అన్నారు. ఉచితంగా కుట్టు మిషన్ పంపిణీ చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మైనార్టీ మహిళలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా మద్దూరు మండల కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో



మద్దూర్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సి.చంద్రప్ప,మాజీ సర్పంచ్ వీరారెడ్డి, నర్సిములు, శ్రీనివాస్, యండి. ఖాజా, కృష్ణ,లాలప్ప,మైనార్టీలు పాల్గొన్నారు.

## యువత మద్యం మత్తుకు దురంగా ఉండాలి

ప్రిన్సిపాల్ రవిపరంగి




నాగర్ కర్నూల్ జూన్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి) శ్రీ ఉమా మహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకొండనాగుల అంతర్జాతీయ మారక ద్రవ్యాల నిరోధక దినోత్సవ సందర్భంగా కళాశాలలో గురువారం మాదకద్రవ్యాల నిరోధం పై అవగాహన కల్పించడం జరిగింది. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ( టీజీఏఎన్.బి ) ఆదేశాల మేరకు కళాశాలలు విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన వారికి మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలను కళాశాల ప్రిన్సిపాల్ రవి పరంగి అందించడం జరిగింది. శ్రీ ఉమామహేశ్వరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి పరంగి మాట్లాడుతు యువత ముఖ్యంగా కౌమార దశలో వ్యాసనాలకు , దురలవాట్లకు బానిసయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి 'యువత మేలుకో భవిషత్తును కాపాడుకో, అని నినదించడం జరిగింది. అదేవిధంగా మద్యము మరియు ఇతర వ్యసనాలతో చెడిపోయా అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి వాటి వల్ల కలిగే అనర్థాలను కూడా తెలియజేయడం జరిగినది. మరియు భవిష్యత్తులో మన కార్యచరణ అనేదానిపై కౌమర దశలోనే ఉంటుంది కాబట్టి ఈ కౌమర దశను ఏ చెడువాలు వాటిలకు దగ్గర రానీయకుండా స్వయం నియంత్రణలో ఉండాలని తెలియజేయడం జరిగినది. అదే విధంగా విద్యార్థిని విద్యార్థుల చే భవిషత్తులో మాధక ద్రవ్యాలకు దూరంగా ఉండి తమని తామే కాకుండా కుటుంబాన్ని సమాజాన్ని కాపాడుకోవాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగినది . ఇట్టి కార్య క్రమంలో యాంటీ డ్రగ్స్ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మా గౌడ్, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గోనడం జరిగింది.

## అదుపుతప్పి ప్రైవేటు బస్సు బోల్తా

క్షతగాత్రులకు జెన్కో ఆసుపత్రికి తరలింపు

ప్రాణ నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న పెండ్లి బృందం



నాగర్ కర్నూల్ జూన్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమల పెంట గ్రామ సమీపంలోని శ్రీశైలం.. హైదరాబాద్ జాతీయ రహదారి పై టీఎస్ 08 యుఏ 23 29 నెంబరు గల ప్రైవేటు బస్సు దోమల పేట బస్టాండ్ సమీపంలో బ్రేక్ ఫెయిల్ అయి అవుని ఢీ కొట్టి పక్కనే ఉన్న గోడను ఢీకొనడంతో బోల్తా పడిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ జిల్లా నుండి పెండ్లి అనంతరం దైవ దర్శన నిమిత్తం శ్రీశైలం దర్శనానికి వెళ్తుండగా ప్రైవేటు బస్సు బ్రేక్ ఫెయిల్ అయి బోల్తా పడిన సంఘటన చోటుచేసుకుందని ఏఎస్ఐ బాలు నాయక్ పేర్కొన్నారు. క్షతగాత్రులకు 108 అంబులెన్స్ లో ఈగలుపెంటలోని జెన్కో ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. ఇద్దరు ముగ్గురికి పరిస్థితి విషమించడం ద్వారా మెరుగైన చికిత్స నిమిత్తం నగరానికి తరలించడం జరిగిందన్నారు. కాగా ప్రవేట్ బస్సులో 40 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడటం ద్వారా ఇటు ప్రజలు అటు కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను తర్వాత వెల్లడిస్తామన్నారు

# మృతి చెందిన మహిళా సంఘ సభ్యులకు ప్రమాద బీమా మంజూరు



**నాగర్ కర్నూల్ : జూన్ 26 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూలు మున్సిపాలిటీ పరిధిలో ప్రమాదవశాత్తు మరణించిన ఇద్దరు మహిళా సంఘ సభ్యులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ప్రమాద బీమా రూ.10 లక్షలు మంజూరు అయినట్లు నాగర్ కర్నూలు స్త్రీనిధి మేనేజర్ పి.విక్రమ్ కుమార్ తెలిపారు.మునిసిపాలిటీ పరిధిలోని దేశిటిక్యాల గ్రామంలో ఆద్య సంఘం సభ్యురాలు కే.భాగ్య ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కు గురై మరణించగా,పట్టణానికి చెందిన చాందిని మహిళా సంఘ సభ్యురాలు అ(స బేగం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.వారి ఇరువురికి ప్రమాద బీమా పథకం ద్వారా ప్రభుత్వం స్త్రీనిధి నుంచి ఒక్కో సభ్యురాలి కుటుంబానికి రూ.10 లక్షలు ప్రమాద బీమా మంజూరు చేసిందని, అదేవిధంగా బ్యాంకు లింకేజీ,స్త్రీనిది రుణాల బకాయి నిల్వను కూడా మాఫీ చేయడం జరిగిందని,త్వరలో వారికి ఉన్నతాధికారుల ద్వారా చెక్కులు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు.అదేవిధంగా లోన్ బీమా పథకంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా మొదటి విడతగా 20 మంది సభ్యులకు13.06 లక్షలు సంఘాల పొదుపు ఖాతాలో జమ చేసిందనీ ఆయన తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్ 26:**మద్దూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో గురువారం రోజు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి చేసిన మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అర్హులైన వారిని మాత్రమే ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కోస్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ ముద్ది భీమప్ప,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం బాబు, వీరేష్ గౌడ్, బాలరాజ్, వెంకట్రాములు గౌడ్, మల్లికార్జున్, చాంద్ పాషా, రామకృష్ణ, కనకప్ప,హుస్సేన్, బసప్ప తదితరులు పాల్గొన్నారు.



# వైద్య విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించాలి

-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ : జూన్ 26 ప్రజా జ్యోతి** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఆకస్మికంగా తనఖీ చేశారు.ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులపై సమగ్ర సమీక్ష నిర్వహించి కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపక సిబ్బందితో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకున్నారు.తరగతి గదులు, ప్రయోగశాలలు (ల్యాబ్‌లు),హాస్టల్ గదులు, వసతులను,భోజనశాలను పరిశీలించి,విద్యార్థుల అవసరమైన సదుపాయాలపై ప్రిన్సిపాల్‌తో చర్చించి కళాశాల పరిసరాల్లోని శుభ్రత,నీటి సరఫరా,విద్యుత్, ఇంటర్నెట్,విద్యార్థుల వసతి,భద్రత,ఆహారం, చదువుకు అవసరమైన ఆధునిక ల్యాబ్ పరికరాలు గ్రంథాలయ వసతుల అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు.కళాశాలలకు అవసరమైన మౌలిక వసతుల ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.వైద్య విద్య సమాజానికి అత్యంత కీలకమైన రంగమని విద్యార్థులు మంచి వాతావరణంలో,సమర్థవంతమైన వసతులతో చదువుకోవాలని ప్రభుత్వ పరంగా అవసరమైన వసతులు



కల్పించడంలో శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల అదనపు భవనాలు,హాస్టల్ సముదాయాల పనులు వేగంగా పూర్తి చేయాలని,పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిన బాధ్యత కాంట్రాక్టర్‌కు ఉందని అన్నారు.కలెక్టర్ వెంట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి, వైద్య కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

## పల్లెల్లో ఎన్నికల వేడి

**వరంగల్ :** : స్థానిక సంస్థలకు సంబంధించి ఎన్నికల నిర్వహిస్తామని అనేక సందర్భాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇక బీసీలకు రిజర్వేషన్లు కూడా కేటాయిస్తామని వెల్లడించింది. బీసీల రిజర్వేషన్ల విషయంలో అనేక న్యాయపరమైన సమస్యలో ఉన్న నేపథ్యంలో.. ప్రభుత్వం కాస్త వెనుకడుగు వేసినట్టు తెలుస్తోంది. ఇటీవల బీసీల రిజర్వేషన్లకు సంబంధించి శాసనసభలో ప్రభుత్వం ఒక తీర్మానాన్ని రూపొందించి కేంద్రానికి పంపించింది. అయితే ఆ తీర్మానాన్ని కేంద్రం ఇంకా ఆమోదించలేదని తెలుస్తోంది. కేంద్రం ఆమోదించిన తర్వాత అది రాష్ట్రపతి పరిధిలోకి వెళ్తుంది. రాష్ట్రపతి ఆమోదముద్ర వేస్తే ఆ బిల్లుకు మోక్షం లభిస్తుంది. అయితే బీసీలు కేవలం తెలంగాణలో మాత్రమే లేరు కాబట్టి.. పైగా రిజర్వేషన్ల అంశం అనేది కేంద్ర పరిధిలోది కాబట్టి.. దీనిపై స్పష్టత రావాల్సిన అవసరం ఉంది.స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడంలో ప్రభుత్వం ఆశించినత స్థాయిలో ఆసక్తి చూపించకపోవడంతో రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం రంగంలోకి దిగింది. ఇప్పటికే స్థానిక సంస్థలకు సంబంధించిన ఎన్నికల వ్యవహారంలో సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి అనేక పిటిషన్లు వెళ్లాయి. ఆ పిటిషన్లను పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం బుధవారం కీలక తీర్పు వెల్లడించింది. సెప్టెంబర్ 30 లోపు ఎన్నికల నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. వార్డుల విభజన ప్రక్రియను నెల రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున న్యాయవాది స్పందించారు.

## ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు పాటించాలి

-డిఇఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ :26 యిబఅవ** ప్రజా జ్యోతి ప్రైవేటు పాఠశాలలు కచ్చితమైన నిబంధనలు పాటించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు.గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఎస్.పీ.ఆర్ ప్రైవేటు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ ప్రైవేటు పాఠశాల తప్పనిసరిగా యాజమాన్య బోర్డు,గవర్నింగ్ బాడీని ఏర్పాటు చేసి నెలవారి సమావేశాలు నిర్వహించుకోవాలని అన్నారు. అదేవిధంగా విధిగా తల్లిదండ్రులతో ప్రతినెలా సమీక్షలు నిర్వహించి భద్రతా, ఆరోగ్య పరిశుభ్రతా కమిటీల ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలకు,ఇంటర్నెట్‌కు బానిసలు కాకుండా అవగాహన కల్పించి నియమ నిబంధనలకు లోబడి ఫీజులు ఉండాలని,ఎట్టి పరిస్థితుల్లో పాఠశాలలో పుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనీఫాంలు విక్రయించవద్దని, స్కూల్ బస్సుల పట్ల భద్రతా నియమాలు పాటించేలా జాగ్రత్తలు తీసుకోవాలని బస్సులో విద్యార్థుల పూర్తిరక్షణకు రోడ్‌సైడ్ పాఠశాలలు తప్పనిసరిగా రోడ్డుపై జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేసుకోవాలని పాఠశాలల్లో తప్పనిసరిగా అగ్నిమాపక భద్రతా చర్యలు తీసుకోవాలని సాంస్కృతిక కార్యక్రమాలను పాఠ్య ప్రణాళికలో భాగం చేయాలని,పాఠశాల భవనాలు పూర్తి భద్రతతో ఉండాలని,ఓపెన్ కారిడార్ ఉన్న అంతస్తుల్లో గ్రిల్స్ ఏర్పాటు చేయాలని,పాఠశాల విద్యార్థులతో మాట్లాడి విద్యార్థుల చదువు,ఫీజులు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.

## బాసు హనుమంతు,బాసు శ్యామలకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



**గద్వాల( ప్రజా జ్యోతి) జూన్ 26:**గురువారం గద్వాల పట్టణంలోని గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు మధ్య గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు శ్యామల, హనుమంతు నాయుడు పెళ్లి రోజు వేడుకలు ఘనంగా పార్టీ నాయకులు చేతుల మీదుగా కేక్ కట్ చేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.